నాగర్‌కర్నూల్‌లో విస్తృత తనిఖీలు

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

జిల్లా కేంద్రంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 19: జిల్లా కేంద్రంలోని బస్టాండ్, కిరాణం షాపుల్లో డ్రగ్స్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో ఆర్ఐ జగన్ ఆధ్వర్యంలో జిల్లా రిజర్వ్ పోలీసులు శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేశారని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. యువత భవిష్యత్ నాశనం కాకుండా ముందస్తుగా తనిఖీలు చేపట్టి సాధ్యమైనంత వరకు డ్రగ్స్‌ని అరికట్టడానికి ప్రయత్నిస్తామన్నారు. తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనిస్తుండాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నదని, పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా ఆయుత చండీయాగం

ఆయుత చండీ అతిరుద్ర యాగం చేస్తున్న దంపతులు

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 19: జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ దివ్య మంగళ శాసనములతో నిర్వహిస్తున్న ఆయుత చండీ అతిరుద్రయాగంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి దంపతులు శుక్రవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాగర్‌కర్నూల్ ప్రాంత ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని, అష్టఐశ్వర్యాలు కలగాలని కోరారు. ఇలాంటి దైవ కార్యక్రమాలకు ప్రజలకు మేలు చేకూర్చే కార్యక్రమాలపై తమవంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం స్వరూపానంద స్వామి ఆశీస్సులు తీసుకొని అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో నాయకులు రవి, బాలాగౌడ్, కృష్ణారెడ్డి, మాజి ఎంపీటీసీ భీమయ్య, వెంకటేశ్, దామోదర్ రెడ్డి, భీముడు, సత్యం, విష్ణుచారి, అహ్మద్ తదితరులు ఉన్నారు.

విషజ్వరాల గుప్పిట ఎంసీ తండావాసులు

- మంత్రగాళ్లను ఆశ్రయిస్తున్న వైనం
- గొడవకు దారి తీసిన మూఢనమ్మకం
- విజృంభించిన మలేరియా, టైఫాయిడ్

లింగాల, జూలై 19: మండలంలోని మల్లోనిచెరువుతండాలో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. 15రోజులుగా ప్రతి ఇంటిలో ఇద్దరు, ముగ్గురు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఒక వైపు దవాఖానల్లో వైద్యం చేయించుకుంటూనే, త్వరగా తగ్గడం లేదని మరో వైపు స్థానిక మంత్రగాళ్లను ఆశ్రయిస్తున్నారు. దీంతో నాలుగేళ్ల క్రితం గ్రామంలో బొడ్రాయిని ప్రతిష్ఠించి, గ్రామ దేవతకు పూజలు చేయకుండా వదిలేయడం వల్ల ఇలా జరుగుతోందని మంత్రగాడు చెప్పాడు. దీనికి పరిహారంగా నాలుగు నిమ్మకాయలు మంత్రించి ఇచ్చి, గ్రామ పొలిమేరలో నాలుగు దిక్కుల్లో పాతిపెట్టాలని సూచించాడు. ఈ మేరకు తండావాసులు కొందరు గురువారం రాత్రి నిమ్మకాయలను పాతిపెట్టారు. ఈ విషయం తండా మొత్తం తెలియడంతో ఆ పక్కనే పొలాలు ఉన్నవారు స్పందించారు. నిమ్మకాయలను తమ పొలంలో ఎందుకు పాతిపెట్టారని తండాలో ఉన్న యాదవ కుటుంబం శాపనార్థాలు పెట్టింది. ఈ క్రమంలో యాదవ కుటుంబానికి, గ్రామస్తులకు శుక్రవారం గొడవ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామాన్ని సందర్శించి, పరిస్థితిని సమీక్షించారు.

నిరుద్యోగుల అక్రమ అరెస్ట్ తగదు

- బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వంశీనాయక్

అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతున్న వంశీనాయక్

అచ్చంపేటరూరల్, జూలై19: కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ, ప్రజాసంఘాల నేతలను అక్రమ అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నదని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కొర్రవంశీనాయక్ ఆరోపించారు. శుక్రవారం అచ్చంపేట పోలీసులు అకారణంగా అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారని వాపోయారు. పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ చీటికి మాటికి కారణం లేకుండా స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. నిరుద్యోగ యువకులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. నిరుద్యోగుల హామీలు నెరవేర్చే వరకు తమ పోరాటం సాగిస్తామన్నారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.236 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS BR. Mahabubnagar ... Disputant
And
A. Krishna Kumar and others ... Opponents
NOTICE
To
1) A. Krishna Kumar S/o A. Laxmaiah, Aged: 42 years, Occ: Prop. Raghavendra Medical & General Store, R/o H.No.C-502, Gumduru Village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist.
2) P. Amarendar S/o P. Ramchandraiah, Aged: 44 Years, Occ: ALM/OP/Thadur, O/o TSSPDCL, Nagarkurnool, R/o H.No.3-37, Gunduru Village, Kalwakurthy Mandal, Nagarkurnool Dist.
3) A. Balawswamy S/o A. Purshotham, Aged: 44 years, Occ: LM/OP/Thadur, O/o TSSPDCL, Nagarkurnool, R/o H.No.1-75, Ippakunta Village, Balmur Mandal, Nagarkurnool Dist.
4) R. Ganesh S/o R. Bala Swamy, aged : 46 years, Occ: LM/OP/Achampet, O/o TSSPDCL, Nagarkurnool, R/o H.No.15-357, Teachers Colony, Nagarkurnool town & Dist. ...Opponents
Sub: Claim for Recovery of Rs.4,60,376-00 (Rupees Four lakhs Sixty thousand Three hundred and Seventy Six olny)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 27-07-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
TOLET SHOPS
★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.
NT-MBNR
OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All
PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ ఐటీ పార్క్ దగ్గరలో 1 ఎకరా అగ్రికల్చర్ East Face ల్యాండ్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 9642799800 / 9346902007.
NT-Raju Yadav
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

సమయపాలన పాటించాలి

- జెడ్పీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- బిజినేపల్లి ప్రభుత్వ దవాఖాన, గురుకుల పాఠశాల పరిశీలన

బిజినేపల్లిలోని గురుకుల విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్‌లో జెడ్పీ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్‌టౌన్/బిజినేపల్లి, జూ లై 19: జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బం ది సమయపాలన పాటించాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతలు ఈనెల 4న స్వీకరించిన తర్వాత శుక్రవారం మొదటిసారి జెడ్పీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇన్‌చార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి గోపాల్‌నాయక్ కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. చైర్‌పర్సన్ ఛాంబర్‌లో జెడ్పీ సీఈవో, కలెక్టర్ సమావేశమయ్యారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, జిల్లా పరిషత్ పరిధిలోని అత్యవసరమైన పనులను పెండింగ్‌లో పెట్టకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం పలువిభాగాలను సందర్శించారు. సిబ్బందితో మాట్లాడి, పలు సూచనలు చేశారు. వారి వెంట పర్యవేక్షకులు యూసుఫ్ తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వసతులను వినియోగించుకొని విద్యార్థులు భవిష్యత్‌లో రాణించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శుక్రవారం బిజినేపల్లిలోని గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు. కుమారునికి ఫిట్స్ రావడంతో తల్లి చికిత్స కోసం ప్రభుత్వ దవాఖానకు తీసుకురావడంతో స్పందించిన కలెక్టర్ స్థానిక తాసీల్దార్ వాహనంలో నాగర్‌కర్నూల్ జిల్లా దవాఖానకు తరలించాలని చెప్పి పంపించారు. అనంతరం స్థానిక గురుకుల పాఠశాలను పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కతలప్ప, డాక్టర్ శివకుమార్ పాల్గొన్నారు.

ఒకేసారి రుణమాఫీ ఏమైంది?

- రైతులను మోసం చేసి కాంగ్రెస్ సంబురాలు
- వానాకాలం పెట్టుబడికి రైతుభరోసా ఎప్పుడో..

కోడేరు, జూలై 19: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని రైతులకు పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా కింద ఎకరాకు రూ.7,500 ఇస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ ఎందుకు అమలు చేయడంలేదని బీఆర్ఎస్ కోడేరు మండల అధ్యక్షుడు సూర్యరాజశేఖర్ గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వివిధ కారణాలతో కొందరికే రుణమాఫీ చేయడం తగదని, ఎలాంటి షరతులు లేకుండా 2018 కంటే ముందు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. సగంమందికే రుణమాఫీ చేసి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు సంబురాలు జరుపుకోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. యాసంగిలో రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా రైతులకు రూ.2వేల కోట్లు ఎగ్గొట్టిందని, ఎకరాకు రూ.7,500 చొప్పున రూ.10వేల కోట్లు ప్రభుత్వం ఎగ్గొట్టిందని విమర్శించారు. రూ.కోటి 73లక్షల మంది మహిళలకు నెలకు రూ.2500 చొప్పున ఈప్రభుత్వం బాకీ పడిందని, అదేవిధంగా కౌలు రైతులకు ఇస్తామన్న రైతు భరోసా పథకానికి తిలోదకాలు ఇచ్చిందన్నారు. దివ్యాంగులకు, నిరుద్యోగులకు ఇస్తామన్న భృతిని నేటికీ ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు.

కంటితుడుపుగా రైతు రుణమాఫీ

- మాజీ జెడ్పీటీసీ చిట్టెమ్మ

మాట్లాడుతున్న చిట్టెమ్మ

పెంట్లవెల్లి, జూలై19: రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీని తుంగలో తొక్కుతూ ప్రభుత్వం కంటి తుడుపుగా కొందరికే రూ.లక్ష రుణమాఫీ చేసిందని పెంట్లవెల్లి మాజీ జెడ్పీటీసీ చిట్టెమ్మ అన్నారు. శుక్రవారం ఆమె తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి, రాష్ట్రంలోని రైతులందరికీ రుణమాఫీ చేశామని అసత్య ప్రచారం చేస్తూ సంబురాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా రైతు కూలీలకు ఇస్తామన్న రూ.12వేలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతు భరోసాను మభ్యపెట్టడానికే ప్రభుత్వం రైతురుణమాఫీ చేస్తున్నదన్నారు. ఈ వానాకాలం రైతు భరోసా కింద ఎకరాకు రూ.7,500 ఇవ్వాలంటే రాష్ట్రవ్యాప్తంగా రూ.11,250 కోట్లు అవసరం. కానీ రుణమాఫీ చేస్తే రూ.6,950 కోట్లతోనే అయిపోతుందని భావించి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా ఇవ్వకుండా రైతులను మోసగిస్తున్నదని విమర్శించారు. రైతులను మోసగించి సంబురాలు చేసుకోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బ్యాంకుల వద్ద రైతుల పడిగాపులు

తిమ్మాజిపేట, జూలై 19: ప్రభుత్వం చేసిన రుణమాఫీ తమకు వర్తించదా అంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని వివిధ బ్యాంకుల వద్ద పడిగాపులు కాశారు. మండల కేంద్రంలోని ఎస్‌బీఐ వద్ద భారీగా గుమిగూడడంతో సిబ్బంది ఎవరినీ లోపలికి అనుమతించలేదు. ఒకరిద్దరిని మాత్రమే అనుమతించారు. మండలంలో మొత్తం 2840 మంది రైతులకు రూ.లక్ష మేర రుణమాఫీ అయ్యిందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

ఒకేదఫాలో మాఫీ చేయాలి

పెద్దకొత్తపల్లి, జూలై 18: ఒకేసారి రూ.2లక్షల రుణాన్ని మాఫీ చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గణేశ్‌రావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రూ.లక్ష రుణమాఫీ చాలా గ్రామాల్లో రైతులకు రాలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలను రైతులు నమ్మొద్దన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో చేపట్టిన సంక్షేమమే నేటికీ గ్రామాల్లో ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు.

అచ్చంపేటలో ఎడ్లబండి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఏకకాలంలో రుణమాఫీతో చరిత్ర

- అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్, జూలై 19: అచ్చంపేటలో రైతు రుణమాఫీ సందర్భంగా రైతులు పట్టణంలోని ఎన్‌టీఆర్ స్టేడియం నుంచి ఎడ్లబండి ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి కాంగ్రెస్ పార్టీ దేశ చరిత్రలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, మల్లేశ్, కౌన్సిలర్, పలుగ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీపై సంబురాలు

పెద్దకొత్తపల్లి, జూలై 18: రైతులకు రుణమాఫీపై శుక్రవారం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. బస్టాండ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

- ఆర్టీసీ డీఎం సుభాషిణి

ముగ్గులు వేసిన మహిళలను అభినందిస్తున్న డీఎం సుభాషిణి

కల్వకుర్తి రూరల్, జూలై 19: ఆర్టీసీ ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తి డిపోను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కల్వకుర్తి టీఎస్ ఆర్టీసీ డీఎం సుభాషిణి చెప్పారు. శుక్రవారం కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో సంస్థ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు 'లక్షే-లక్ష్యం' కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులను ఉత్సాహపరిచేందుకు ఆటాపాట కార్యక్రమాలతో పాటు వాలీబాల్, కుర్చీలాట, ముగ్గుల పోటీలు నిర్వహించారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం, క్షేమదాయకమని డీఎం సుభాషిణి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి డిపోలో 4గంటల నుంచి 5గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ కాల్‌లో పలువురి నుంచి సమస్యలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇచ్చిన హామీ అమలు చేయాలి

ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు

అచ్చంపేటరూరల్, జూలై19: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచినా తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆశ వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎస్.పార్వతమ్మ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు దేశ్యానాయక్, నిర్మల, నాగరాజు, సయ్యద్, అంగన్‌వాడీ టీచర్లు భారతి, చంద్రకళ, పద్మ, బుచ్చమ్మ, బుషీర, రాజమ్మ, పద్మమ్మ,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

గౌడ్‌లకు ప్రభుత్వం పెద్దపీట

మాట్లాడుతున్న వంగ రాజశేఖర్ గౌడ్

కొల్లాపూర్, జూలై 19: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయుడని, సకలజనుల అభివృద్ధి కోసం పని చేసిన పాపన్న గౌడ్ జీవిత చరిత్ర తెలియజేయాలని గౌడ సంఘం జిల్లా నాయకుడు వంగ రాజశేఖర్ గౌడ్ అన్నారు. శుక్రవారం కొల్లాపూర్‌లోని కేఎల్ఐ గెస్ట్‌హౌస్‌లో జిల్లా గౌడ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సోమవారం నాగర్‌కర్నూల్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహావిష్కరణ ఉంటుందని, ఈ కార్యక్రమానికి మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గౌడల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గౌడ సంఘం జిల్లా నాయకులు వెంకటస్వామి గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గోవింద్ గౌడ్, సుదర్శన్ గౌడ్, సాయికృష్ణ గౌడ్, రామకృష్ణ గౌడ్, మధుసూదన్‌గౌడ్, శివన్న గౌడ్, యాదగిరి గౌడ్. భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేమమే ఫౌండేషన్ లక్ష్యం

జ్యోతి ప్రజ్వలన చేసి నేత్రవైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి, వరప్రసాద్‌రెడ్డి

వెల్దండ, జూలై 19: ప్రజల క్షేమం, అభివృద్ధి, ఐక్యత ఫౌండేషన్ లక్ష్యమని గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వెల్దండలోని ఏవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్రవైద్య శిబిరాన్ని వారు ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. పరీక్షలు చేసి, మందులు, అద్దాలు పంపిణీ చేశారు. 20 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. 9రోజుల పాటు వైద్య శిబిరం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో శంకర నేత్రాలయ మెంబర్ అరుణ్‌కుమార్, నాయకులు శ్రీరాములు, వెంకట్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, మల్లయ్య, రమేశ్‌నాయక్, కొండల్, అభినవ్‌రెడ్డి యూసుఫ్, శ్రీపతి, తిర్పతి తదితరులు ఉన్నారు.

మేకల మందపై పులిదాడి

పులిదాడితో తండాకు వచ్చిన మేకలమంద, యజమానులు

బిజినేపల్లి, జూలై 18: మండలంలోని మీట్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోగల భీమునితండా సమీపంలోని అటవీ ప్రాంతంలో మేకల మందపై పులిదాడి చేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌నాయక్, రవినాయక్ అనే తండ్రీ కొడుకులు ప్రతినిత్యం మాదిరిగానే తమ మేకలను తండా సమీపంలోని అటవీ ప్రాంతంలో మేపడానికి వెళ్లారు. ఈక్రమంలో ఒక్కసారిగా పులి, మేకలమందపై దాడి చేసింది. గమనించిన యజమానులు గట్టిగా కేకలు వేసి తరమడంతో మేకను వదిలిఅడవిలోకి పారిపోయింది. వెంటనే యజమానులు మందతో తండాకు చేరుకుని స్థానికులకు తెలిపారు. ఈఘటనతో తండాతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

డీఎంహెచ్‌వోగా స్వరాజ్యలక్ష్మి

నాగర్‌కర్నూల్‌టౌన్, జూలై 19: సాధారణ బదిలీల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా వైద్యారోగ్య శాఖాధికారిగా స్వరాజ్యలక్ష్మి రానున్నారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ బదిలీపై శేర్లింగంపల్లి వెళ్లారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

తిమ్మాజిపేట, జూలై 19: ఉద్యోగ, ఉపాధ్యాయ పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని యూటీఎఫ్ మండల నాయకులు డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నసీర్, శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పీఆర్‌సీ, డీఏలను ప్రకటించాలని, ఖాళీగా మిగిలిన స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయ పోస్టులకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎంఎల్‌సీ ఎన్నికల ఓటు హక్కు కల్పించాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి, పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. మండలంలో యూటీఎఫ్ సభ్యత్వ నమోదును ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మణ్, రాములు, రాధాకృష్ణ, కుర్మయ్య, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

మహిళల గోరింటాకు సంబురాలు

చేతులకు గోరింటాకు చూపుతున్న మహిళలు

అచ్చంపేటరూరల్, జూలై19: మహిళలు చైతన్యవంతమై సమాజ సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలవాలని అంజీమాతా సేవా సమితి అధ్యక్షురాలు రాజపుత్ర సునితాబాయి అన్నారు. ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గోరింటాకు సంబురాల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శకుంతల, కోశాధికారి హేమలత, సభ్యులు మంగమ్మ, భవాని, చంద్రకళ, నారాయణమ్మ, కవిత, అశ్విని, వరలక్ష్మి, ఝాన్సి, జ్యోతి, మంజూల, లతరెడ్డి, గిరిజ, జయమ్మ, శైలజా, సీతా, లక్ష్మీబాయి, శారద, రాజేశ్వరి, స్రవంతి, లత, శమంత, సహస్ర, స్వప్న, గాయత్రి, దేవి, శ్వేత, మల్లమ్మ పాల్గొన్నారు.

తాడూరులో ఎడతెరిపి లేని వర్షం

తాడూరు, జూలై 19 : మండలంలో వారంరోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. దీనివల్ల మెట్టపంటలకు ఎంతో మేలు చేకూరుతున్నదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పశువులకు పశుగ్రాసం కొరత, పంట పొలాల్లో కలుపు ఏపుగా పెరిగి రైతులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.

యువకుడు ఆకస్మిక మృతి

బల్మూరు, జూలై19: మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన యువకుడు చింత సత్యనారాయణ(35) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందాడు. మండల మహిళా సమాఖ్యలో వీవోగా పనిచేస్తున్నాడు. మృతికి కారణాలు తెలియరాలేదు. ఇతడికి భార్య మతమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సమాఖ్య అధికారులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

అచ్చంపేటలో చెలరేగుతున్న వీధికుక్కలు

అచ్చంపేటలోని ఓ కాలనీలో ఉన్న వీధి కుక్కలు

అచ్చంపేటటౌన్, జూలై 19: అచ్చంపేటలోని పలు కాలనీల్లో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పలుకాలనీలలో అరడజనుకుపైగా కుక్కలు వీధుల్లో తిరుగుతూ కనిపిస్తున్నాయి. అప్పుడప్పుడు జనాలపైకి ఎగబడి, గాయపరుస్తున్నాయని కాలనీల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని క